సాక్షి
విశాఖపట్నం
7
శనివారం । 7 । అక్టోబర్ । 2023



న్యూస్‌రీల్

అప్పన్న సన్నిధిలో దేవులపల్లి అమర్



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న అమర్

సింహాచలం: శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామిని శుక్రవారం జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ దర్శించుకున్నారు. ఆలయంలోని కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకుని మొక్కుతీర్చుకున్నారు. అమర్ పేరిట అర్చకులు అంతరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేద ఆశీర్వచనం అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని ఏఈవో భ్రమరాంబ అందజేశారు. సమాచార శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు వి.మణిరామ్, వ్యక్తిగత కార్యదర్శి పి.రాజశేఖర్, సింహాచలం దేవస్థానం పీఆర్‌వో నాయుడు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

జగన్నాథుడి సన్నిధిలో అర్చక ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్



తనూజ విష్ణువర్ధన్‌ను సత్కరిస్తున్న ధర్మకర్తల మండలి, ఆలయ అర్చకులు

దాబాగార్డెన్స్: ఆంధ్రప్రదేశ్ అర్చక ట్రైనింగ్ అకాడమీ డైరెక్టర్‌గా తిరుపతిలో ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్రీయ సంస్కృతి విద్యాపీఠం ప్రతినిధి డాక్టర్ తనూజ విష్ణువర్ధన్ శుక్రవారం విశాఖ వచ్చారు. టౌన్ కొత్తరోడ్డులోని జగన్నాథస్వామిని దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఆయనకు అర్చన, దర్శనాలు కల్పించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాజగోపాల్, ఆంధ్రప్రదేశ్ అర్చక సమాఖ్య ఉపాధ్యక్షుడు రొంపిచర్ల సింగరాచార స్వామి, ఉత్తరాంధ్ర అర్చక సమాఖ్య ప్రధాన కార్యదర్శి పానంగపల్లి రంగనాథచార్యులు, అర్చక ప్రతినిధులు పాల్గొన్నారు.

స్టీఫెన్‌కు అమెరికన్ కాన్సులేట్ అధికారుల అభినందన



స్టీఫెన్‌ను అభినందిస్తూ పెట్టిన పోస్ట్

ఏయూక్యాంపస్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలను చేపట్టిన ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్‌ని హైదరాబాదులోని అమెరికన్ కౌన్సులేట్ అధికారులు అభినందించారు. ఈ మేరకు అమెరికన్ కాన్సులేట్ అధికారులు తమ అధికారిక సామాజిక మాధ్యమంలో ఆచార్య స్టీఫెన్‌ను అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. ఏయూ ఏర్పాటు చేసిన అమెరికన్ కార్నర్‌కు దీర్ఘకాలంగా మెంటార్‌గా, అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్న ఆచార్య స్టీఫెన్ ఏయూ రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలను చేపట్టడంపై అమెరికన్ కాన్సులేట్ హర్షం వ్యక్తం చేసింది.

పవన్ అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు

తగరపువలస : రాష్ట్రంలో రైతులకు న్యాయం చేసే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఇది తెలిసి కూడా పంచాయతీకి చెందిన రైతులు పవన్ వద్దకు వెళ్లి తనపైనా మజ్జివలసకు చెందిన దాట్ల పెదబాబుపై బురద చల్లే ప్రయత్నం చేశారన్నారు. భీమిలి మండలం లక్ష్మీపురం పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం అనంతరం మీడియాతో మాట్లాడారు. 2015లో మంత్రిగా ఉన్న గంటా శ్రీనివాసరావు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ ఇక్కడి ఇనాం రైతులకు అన్యాయం చేశారన్నారు. సినిమా యాక్టర్ అయినా పవన్‌కు ఏమీ తెలియక అడ్డగోలుగా మాట్లాడుతున్నాడన్నారు. నా జోలికి వస్తే పవన్‌ను కూడా క్షమించనన్నారు.

విశాఖలో క్రికెట్ లీగ్

విశాఖ స్పోర్ట్స్ : లెజెండ్స్ క్రికెట్ లీగ్ రెండో సీజన్ విశాఖలో ప్రారంభం కానుంది. ఈలీగ్‌లో భాగంగా 19 మ్యాచ్‌లు జరగనుండగా తొలి మూడు మ్యాచ్‌లు వైఎస్సార్ స్టేడియంలో నిర్వహించనున్నారు. నవంబర్ 18 నుంచి ప్రారంభం కానున్న ఈలీగ్‌లో మిగిలిన మ్యాచ్‌లు జమ్ము,రాంచీ, డెహ్రాడూన్, సూరత్ వేదికలుగా నిర్వహించనున్నారు.

విద్యుత్ సరఫరాలో 1 నంబర్



- రోజుకు సగటున 4 నిమిషాలు మాత్రమే పవర్ 'కట్'
- సర్కిల్ పరిధిలో తగ్గుతున్న సరఫరా అంతరాయం
- 2 నెలలుగా 9 నిమిషాలు.. అక్టోబర్‌లో నాలుగు నిమిషాలు మాత్రమే
- పునరుద్ధరణ పనుల్లో వినూత్న ప్రణాళికలు
- ఏపీఈపీడీసీఎల్ పరిధిలో దూకుడుగా విశాఖపట్నం సర్కిల్

గాలి వీచిందా..? అయితే కరెంట్ గోవిందా.?
వర్షం పడుతోందా..? టార్చ్‌లైట్స్, చార్జింగ్ లైట్స్ వెతుక్కోవాల్సిందే. ఇంకేముంది.. గంటల తరబడి కరెంట్ రాదు.
ఏంటో ఈ పవర్ సప్లై ..రోజులో గంటల తరబడి కరెంట్ ఉండటం లేదు.
ఇదీ ఒకప్పుడు వినియోగదారుల నుంచి తరచూ వినిపించిన మాట..
కాలం మారింది.. కరెంట్ సరఫరాలోనూ మార్పులు వచ్చాయి. సరఫరా అంతరాయమూ మారింది. వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దుకుంటూ.. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు విశాఖ సర్కిల్ నిరంతరం శ్రమిస్తోంది. అందుకే సగటున పవర్ కట్‌ను రోజులో కేవలం 4 నిమిషాలకు మాత్రమే తగ్గించుకుంటూ ఈపీడీసీఎల్ పరిధిలో ఉన్న సర్కిళ్లలో నంబర్ వన్‌లో కొనసాగుతోంది. విద్యుత్ సరఫరా విషయంలో విశాఖ దూకుడుగా వ్యవహరిస్తోందని సైడీ సైఫీ సూచీలే స్పష్టం చేస్తున్నాయి.

– సాక్షి, విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) పరిధిలో 5 సర్కిల్స్ ఉన్నాయి. విశాఖపట్నం, రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, ఏలూరు, విజయనగరం సర్కిల్స్ పరిధిలో నిరంతరం విద్యుత్ సరఫరాలో ఉన్న లోపాలు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలిస్తోంది. ఇందుకోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలే సిస్టమ్ యావరేజ్ ఇంట్రప్షన్ డ్యూరేషన్ ఇండెక్స్ (సైడీ), సిస్టమ్ యావరేజ్ ఇంట్రప్షన్ ఫ్రీక్వెన్సీ ఇండెక్స్ (సైఫీ). రోజూ ఆయా సర్కిల్స్ పరిధిలో ఎంత సేపు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.? ఎంత సమయానికి పునరుద్ధరించారు.? ఇలాంటి వివరాలను ఎప్పటికప్పుడు గణిస్తూ సరాసరిని చూపిస్తుంటుంది. ఈ విషయంలో విశాఖ సర్కిల్ నంబర్‌వన్‌లో నిలిచింది. ఈ సర్కిల్ పరిధిలో 17,57,727 మంది వినియోగదారులున్నారు. ఇందులో 15,02,204 డొమెస్టిక్ కనెక్షన్లుండగా, 1,70,580 కమర్షియల్, 49,037 అగ్రికల్చర్, 30,632 ఇన్‌స్టిట్యూషనల్, 5,274 ఇండస్ట్రీస్ కనెక్షన్లున్నాయి. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని సైడీ సైఫీ ర్యాంకింగ్‌ను ప్రకటిస్తుంది.

నాలుగు నిమిషాలు మాత్రమే..

2014–19 మధ్య కాలంతో పోల్చితే సర్కిల్ పరిధిలో వినూత్న మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ కాలంలో రోజుకు సగటున 60 నుంచి 85 నిమిషాల వరకూ విద్యుత్ అంతరాయం ఉండేది. అంటే 24 గంటల్లో కనీసం గంటకు పైగా కరెంట్ కోతలు ప్రజలను ఇబ్బందులకు గురిచేసేవి. పంపిణీ విషయంలో పక్కాగా వ్యవహరిస్తూ ఆధునిక సాంకేతికతను సిబ్బంది అందిపుచ్చుకుంటూ సరఫరా అంతరాయాన్ని తగ్గించారు. గంట ఉండే అంతరాయం క్రమంగా నిమిషాలకు చేరుకుంది. ఇప్పుడు కేవలం 4 నుంచి 10 నిమిషాలు మాత్రమే రోజులో విద్యుత్ అంతరాయం ఉంటుంది. ఈ ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సగటున రోజుకు 9 నిమిషాలు మాత్రమే సరఫరాకు అంతరాయం ఉండగా.. ఈ నెలలో కేవలం 4 నిమిషాలు మాత్రమే సగటు ఇంట్రప్షన్ ఉన్నట్లు సైడీ సైఫీ నివేదికలో స్పష్టమైంది.

నంబర్ వన్ ర్యాంకులో... విశాఖ సర్కిల్

గత కొద్ది నెలలుగా విశాఖ సర్కిల్ సైడీ సైఫీ ర్యాంకింగ్‌లో నంబర్‌వన్ స్థానాన్ని నిలబెట్టుకుంటోంది. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అంతరాయాలు లేకుండా అందించడంలో సర్కిల్ అధికారులు, సిబ్బంది సఫలీకృతమవుతున్నారు. తర్వాత ర్యాంకింగ్స్‌లో రాజమండ్రి, శ్రీకాకుళం, ఏలూరు, విజయనగరం ఉన్నాయి. కేవలం సర్కిల్ మాత్రమే కాకుండా.. ఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు ఇంట్రప్షన్ తగ్గిస్తూ సరఫరా అందిస్తున్నారు. విశాఖ సర్కిల్‌లో 4 నిమిషాలు మాత్రమే ఉండగా రాజమహేంద్రవరంలో 8 నిమిషాలు, శ్రీకాకుళం పరిధిలో 10, విజయనగరంలో 13, ఏలూరులో 16 నిమిషాలు మాత్రమే రోజుకు సగటున విద్యుత్ కోతలు జరుగుతున్నట్లు సైడీ సైఫీ ర్యాంకింగ్స్‌లో స్పష్టమైంది.

విశాఖ సర్కిల్‌లో కనెక్షన్లు

మొత్తం:	17,57,727
డొమెస్టిక్ :	15,02,204
కమర్షియల్:	1,70,580
అగ్రికల్చర్:	49,037
ఇన్‌స్టిట్యూషనల్ :	30,632
ఇండస్ట్రీస్:	5,274

ఏపీఈపీడీసీఎల్ సర్కిల్స్ పరిధిలో సైడీ సైఫీ పెర్ఫార్మెన్స్ వివరాలు

సర్కిల్	మొత్తం ఫీడర్లు	రోజులో సరఫరా సమయం(గం.లలో)	అంతరాయ సమయం (ని.లలో)	ర్యాంకు
విశాఖపట్నం	933	23:55:42	4.17	01
రాజమహేంద్రవరం	953	23:51:12	8:47	02
శ్రీకాకుళం	353	23:49:08	10:51	03
విజయనగరం	425	23:46:09	13:50	04
ఏలూరు	1158	23:43:21	16:38	05



ట్రాన్స్‌ఫార్మర్‌లో తలెత్తిన లోపాలను సరిచేస్తూ..

మరింత తగ్గించేందుకు కృషి చేస్తున్నాం



ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకుంటున్నాం. వినియోగదారులకు ఇచ్చే విద్యుత్‌ను నాణ్యంగా ఎలా అందించాలనే అంశంపై సీఎండీ సలహాలు, సూచనలు తీసుకుంటున్నాం. దానికనుగుణంగా మార్పులు చేస్తూ అంతరాయాన్ని క్రమంగా తగ్గించుకుంటూ వస్తున్నాం. ప్రస్తుతం సగటున 4 నిమిషాలున్న ఇంట్రప్షన్‌ను క్రమంగా తగ్గించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. విపత్తుల కారణంగా ఏదైనా అవాంతరాలు ఎదురైనా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నాం. ఇటీవలే ఆటోమేటెడ్ సబ్‌స్టేషన్‌ను రూపొందించాం. మిగిలిన చోట్లా అదే తరహా టెక్నాలజీ వస్తే ఈ అంతరాయం మరింత తగ్గించగలం.

– ఎల్ మహేంద్రనాథ్,
ఏపీఈపీడీసీఎల్ విశాఖ సర్కిల్ ఎస్‌ఈ

పట్టుచీరపై లలితా సహస్ర నామావళి



చీరపై సహస్ర నామాలు

ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్‌కు చెందిన పి. బాల వెంకట సూర్య శకుంతల శశి పట్టు చీరపై లలితా సహస్ర నామావళి రాశారు. స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ సెక్టార్–6కు చెందిన దేవి గ్రూప్‌కు చెందిన మహిళల బృందంలో ఒకరైన శశి ఏటా దేవి నవరాత్రులకు సామర్లకోట దరి రాయవరం దగ్గర ఉన్న విజయదుర్గ పీఠానికి వెళ్తుంటారు. పీఠంకు ఏటా చీరను బహూకరిస్తుంటారు. ఇటీవల అమ్మవారు ఆమెకు కలలో కనిపించి చీరపై లలితా పారాయణ రాయమన్నారు. దీంతో ఆమె పట్టుచీరపై లలితా నామావళి రాశారు. చీరను ఈనెల 15న పీఠంకు తీసుకువెళ్లి బహూకరిస్తానని ఆమె తెలిపారు. శశి భర్త వీరభద్రరావు స్టీల్‌ప్లాంట్ పీపీఎం విభాగంలో డీజీఎంగా విధులు నిర్వహిస్తున్నారు.



పట్టు చీరపై లలితా సహస్ర నామాలు రాస్తున్న శశి

8న ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

ఏయూక్యాంపస్: ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా కేంద్రంలో ఈ నెల 8వ తేదీన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు యోగా కేంద్రం గౌరవ సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్ తెలిపారు. ఆదివారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు బీచ్‌రోడ్డులోని యోగా కేంద్రంలో శిబిరం నిర్వహిస్తామన్నారు. కేజీహెచ్ పూర్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కె.ఈశ్వర రావు రోగులను పరీక్షించి తగిన చికిత్స విధానాలను వివరిస్తారు. ఇతర సమాచారం కోసం 9440191673 నంబరులో సంప్రదించాలని సూచించారు.

4,118 మందికి ఆరోగ్య రక్ష

కొనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు

మహారాణిపేట: జిల్లాలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో 4,118 మందికి వైద్య సేవలందించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. అర్బన్ పరిధి అక్కయ్యపాలెం ఎన్‌జీజీవోస్ కాలనీలోని యూపీహెచ్‌సీ, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని యూపీహెచ్‌సీ, దక్షిణ నియోజకవర్గంలో పలు చోట్ల, కంచరపాలెం రామ్మూర్తిపంతుల పేట యూపీహెచ్‌సీ, రూరల్‌లో పెందుర్తి పరిధి గుర్రంపాలెం, ఆనందపురం పరిధి గిరిజాల, భీమిలి పరిధి లక్ష్మీపురం, పద్మనాభం పరిధి పాండ్రంగిలోని వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లలో ఈ శిబిరాలు జరిగాయి. ఈ శిబిరాల్లో స్పెషలిస్ట్ వైద్యులను రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి మందులు అందజేసినట్లు డీఎంహెచ్‌వో తెలిపారు.



చంటిబిడ్డతో వైద్య శిబిరానికి..

నేడు ఏడు చోట్ల జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు శనివారం ఏడు చోట్ల నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు తెలిపారు. అర్బన్ పరిధిలో బాలాజీనగర్(ఆరిలోవ), సుబ్బలక్ష్మి కల్యాణ మండపం(రైల్వే న్యూకాలనీ), దేవాడ పీహెచ్‌సీ పరిధిలో దేశపాత్రునిపాలెం, రూరల్‌లో రాంపురం(పెందుర్తి), బోని(ఆనందపురం), పాట్నూరు(భీమిలి), మజ్జివలస(పద్మనాభం) వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో ఈ శిబిరాలు జరుగుతాయి. ఆయా ప్రాంతాల ప్రజలు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



39వ వార్డులో రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న ప్రజలు

స్థాయీ సంఘంలో అన్నీ ఆమోదం

దాబాగార్డెన్స్: పలు అభివృద్ధి పనులకు సంబంధించి జీవీఎంసీ స్థాయీ సంఘం సభ్యులు ఆమోదం తెలిపారని నగర మేయర్, స్థాయీ సంఘం చైర్‌పర్సన్ గొలగాని హరి వెంకటకుమారి తెలిపారు. స్థాయీ సంఘ సమావేశం మేయర్ అధ్యక్షతన శుక్రవారం జీవీఎంసీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థాయీ సంఘం అజెండాలో 10 అంశాలతో పాటు 13 టేబుల్ అజెండాలో అంశాలు పొందుపరచగా మొత్తం 23 అంశాలు ఆమోదం పొందాయన్నారు. ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రూ.కోటి 2 లక్షల పనులు, ప్రజారోగ్య విభాగానికి సంబంధించి జోన్–3 నుంచి కాపులుప్పాడ డంపింగ్ యార్డ్‌కు 2 టిప్పర్ల ద్వారా వ్యర్థాలు తరలించేందుకు 30 రోజులకు రూ.4.80లక్షలు, జీ–20 సదస్సులో స్వచ్ఛ సర్వేక్షణ్‌కు అదనంగా వంద మంది పారిశుధ్య కార్మికులు నెల రోజుల పాటు విధులు నిర్వహించేందుకు రూ.15 లక్షలు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు విధులు నిర్వహించేందుకు 36 మంది వలంటీర్లను 2 నెలల కాల పరిమితికి రూ.10.80 లక్షలు ఖర్చు చేసేందుకు ఆమోదం తెలిపారన్నారు. సమావేశంలో స్థాయీ సంఘ సభ్యులతో పాటు ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, కార్యదర్శి పి.నల్లనయ్య, జోనల్ కమిషనర్ మల్లయ్యనాయుడు, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యనిర్వాహక ఇంజినీర్లు పాల్గొన్నారు.



స్థాయీ సంఘ సమావేశంలో చర్చిస్తున్న మేయర్, సభ్యులు

విశాఖ పోర్టు @ 90

- 9 దశాబ్దాలు పూర్తి చేసుకున్న పోర్టు
- సరికొత్త ప్రణాళికలతో అడుగులు
- మేజర్ పోర్టులతో పోటీపడుతూ అభివృద్ధి

సాక్షి, విశాఖపట్నం : ఈస్ట్‌కోస్ట్ గేట్ వే ఆఫ్ ఇండియాగా నౌకాయానంలో అంతర్జాతీయంగా ఎదుగుతున్న విశాఖపట్నం పోర్టు అథారిటీ తొంభై ఏళ్లు పూర్తి చేసుకుంది. ఏటికేడూ ప్రగతి పథంలో పయనిస్తూ.. నిర్వహణ సామర్థ్యాన్ని మరింత పెంచుకుంటూ దేశంలోని మేజర్ పోర్టులతో పోటీ పడుతూ సరికొత్త వ్యూహాల్ని అనుసరిస్తోంది. మౌలిక వసతుల కల్పనతో పాటు జెట్టీల విస్తరణ, కంటైనర్ టెర్మినల్ విస్తరణ, రవాణా, అనుసంధాన ప్రాజెక్టుల పనులు శరవేగంగా జరుగుతుండటంతో విశాఖ పోర్టు ప్రపంచ వాణిజ్య కేంద్రానికి చిరునామాగా మారనుంది.

1927లో విశాఖపట్నం పోర్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 1933 అక్టోబర్ 7న పోర్టు నుంచి సరకు రవాణాని ప్రారంభించింది. సింథియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ తొలి పాసింజర్ షిప్ జలదుర్గని విశాఖ పోర్టుకు తీసుకొచ్చింది. అప్పటి వైస్రాయ్, గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా లార్డ్ విల్లింగ్డన్ నౌకాశ్రయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విశాఖపట్నం హార్బర్‌ను సుందరంగా తీర్చిదిద్దడంలో ఇంజినీర్లు డబ్ల్యూసీ యాష్, ఓటీ రాటెన్‌బరీలు ముఖ్య భూమిక పోషించారు. పోర్టులో ప్రధానంగా స్టీల్, పవర్, మైనింగ్, పెట్రోలియం, ఎరువులు తదితర సరుకుల్ని నిర్వహిస్తోంది. దేశంలోనే అత్యంత లోతైన కంటైనర్ టెర్మినల్ పోర్టులోనే ఉండటం విశేషం.


ఏటా సంస్కరణలు.. సాంకేతికత పరుగులు

గ్రీన్ పోర్టుగా తీర్చిదిద్దేందుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇప్పటికే 10 మెగావాట్ల సోలార్ పవర్‌ప్లాంట్‌ని ఏర్పాటు చేసి.. పోర్టుకు అవసరమైన విద్యుత్ మొత్తాన్ని సొంతంగా ఉత్పత్తి చేసుకుంటోంది. రూఫ్ టాప్ సోలార్ ద్వారా మరో 190 కిలోవాట్ల విద్యుత్‌ని ఉత్పత్తి చేస్తోంది. 2023–24 నాటికి 20 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తే లక్ష్యంగా అధికారులు నిర్దేశించుకున్నారు.

- ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద రూ.150 కోట్లతో ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ పనులు ప్రారంభించింది. వచ్చే ఏడాది నవంబర్ నాటికి పనులు పూర్తి కానున్నాయి.
- ఏపీ, తెలంగాణా, ఛత్తీస్‌గఢ్, ఒడిషా, మహారాష్ట్ర జార్ఖండ్, మధ్యప్రదేశ్ , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు విశాఖ కంటైనర్ టెర్మినల్ గేట్ వేగా వ్యవహరిస్తోంది.
- మౌలిక వసతుల అభివృద్ధి కోసం ప్రపంచ స్థాయి ట్రక్ పార్కింగ్ టెర్మినల్ ను 666 వాహనాల పార్కింగ్ సామర్థ్యంతో నిర్మించింది. 84,000 టన్నుల సరుకును నిల్వ ఉంచే విధంగా కవర్డ్ స్టోరేజ్ షెడ్ నిర్మాణం పూర్తి చేసింది. ఈ ఏడాది నవంబర్ నాటికి లక్ష టన్నుల సామర్థ్యం కలిగిన మరో కవర్డ్ స్టోరేజ్ యార్డ్ నిర్మాణం పూర్తి కానుంది.
- పోర్టులోని కార్యకలాపాల్ని యాంత్రీకరించే ప్రక్రియ జోరందుకుంది. రూ.655 కోట్లతో ఈక్యూ–7, వెస్ట్ క్యూ–7, 8 బెర్త్ లను యాంత్రీకరించే పనులు పీపీపీ పద్ధతిలో చేపడుతున్నారు.
- రూ.800 కోట్లతో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, సీఎన్జీ బంకరింగ్ స్టేషన్ నెలకొల్పేందుకు హెచ్‌పీసీఎల్, ఐఓసీతో ఎంవోయూ కుదుర్చుకుంది.



కాలుష్యాన్ని నియంత్రిస్తూ..



పోర్టు 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యోగులు, సిబ్బందికి అభినందనలు. విశాఖ ప్రజల సహకారంతోనే నిరంతరాయంగా పోర్టు కార్యకలాపాలు సాగుతున్నాయి. నగరం అభివృద్ధితో పాటు కాలుష్య నియంత్రణపైనా ప్రత్యేక దృష్టి సారించాం. 655 ఎకరాలలో 5.7 లక్షల మొక్కల్ని ఇప్పటి వరకూ నాటాం. బెర్తుల ఆధునికీకరణ, సామర్థ్య విస్తరణతో పాటు సరికొత్త పనులకు శ్రీకారం చుట్టాం. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులతో పాటు ఛానెల్స్, బెర్తులని మరింత లోతుగా విస్తరించడం ద్వారా అంతర్గత వనరుల సైతం నుంచి ఆదాయం ఆర్జించేలా సరికొత్త మార్గాల్ని అన్వేషిస్తున్నాం.

– డా.అంగముత్తు,
విశాఖపట్నం పోర్టు అథారిటీ చైర్మన్



చెస్ విజేతలెవరో..?


• నేడు తుది విడత పోటీలు


పవిత్రతో పోటీపడుతున్న ఏపీ చిన్నారి త్రిపురాంబిక

విశాఖ స్పోర్ట్స్: అండర్-11 జాతీయ చదరంగం చాంపియన్‌షిప్ టైటిల్ సాధించేందుకు.. టోర్నీలో చివరిదైన 11వ రౌండ్‌కు ఓపెన్‌లో ఆన్ష్, బాలికల్లో ప్రతీతి సిద్ధమయ్యారు. విశాఖ పోర్ట్ స్టేడియంలో శుక్రవారం జరిగిన 10వ రౌండ్ టాప్ బోర్డ్‌పై ఆన్ష్-సంజయ్ చివరికి డ్రా చేసుకున్నారు. ఏడున్నర పాయింట్లతో రెండో బోర్డ్‌పై తలపడ్డ ఆయాన్‌పై అర్ణవ్ విజయం సాధించగా, మూడో బోర్డ్‌పై ఏడున్నర పాయింట్లతో ఆడిన మెహుల్ ప్రత్యర్థి సయిద్ (ఏడు పాయింట్లు) చేతిలో పరాజయం పాలయ్యాడు. ఓపెన్‌లో ఎనిమిది పాయింట్ల ఆధిక్యంతో ఏపీ చిన్నారి ఏఎఫ్ఎం త్రిపురాంబికను పవిత్ర తన ఎత్తులతో కంగుతినిపించింది. రెండో బోర్డ్‌పై ఏడున్నర పాయింట్లతో సిద్ధి, ఏడు పాయింట్లతో అర్పిత డ్రా చేసుకుంది. మూడో బోర్డ్‌పై అమేయపై ప్రతీతి విజయం సాధించింది. ఓపెన్‌లో ఆన్ష్(మహారాష్ట్ర) తొమ్మిది పాయింట్లతో ఆధిక్యాన్ని కొనసాగిస్తుండగా.. ఎనిమిదిన్నరేసి పాయింట్లతో సంజయ్, ఎ.ఆరవ్ (తమిళనాడు) గట్టి పోటీనిస్తున్నారు. ఎనిమిదేసి పాయింట్లతో సిద్ధార్థ్, ఎస్.ఆరవ్(కర్నాటక), ప్రణవ్(తమిళనాడు), ఏఐఎం ఆదిక్ (కేరళ), జగ్రీత్(ఢిల్లీ), ఏఐఎం సయిద్ (కర్నాటక), మయాంక్(పశ్చిమ బెంగాల్) టాప్ టెన్‌లో నిలిచి చివరిదైన 11వ రౌండ్‌లో సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు.

విజయమే లక్ష్యంగా... : బాలికల టాప్ బోర్డ్‌పై చివరిదైన 11వ రౌండ్‌లో ప్రతీతి(ఎనిమిదిన్నర పాయింట్లు)తో త్రిపురాంబిక(ఎనిమిది పాయింట్లు) విజయమే లక్ష్యంగా ఎత్తులకు పైఎత్తులు వేయనుంది. ఎనిమిదేసి పాయింట్లతో సిద్ధితో హాన్య, త్రిపురాంబికతో మైషా(ఏడున్నర పాయింట్లు) అమితుమీ తేల్చుకోనున్నారు. ఓపెన్‌లో 9 పాయింట్లతో ఆధిక్యంలో కొనసాగుతున్న ఆన్ష్‌తో ఎ.ఆరవ్ టాప్ బోర్డుపై, సంజయ్‌తో సిద్ధాంత్ రెండో బోర్డ్‌పై టైటిల్‌కు పోటీ పడనున్నారు.





విజయ వికాసం!

• వినూత్న ఆలోచనలకు కార్యరూపం
• తమ కాళ్లపై నిలబడుతూ సాటి వారికి ఆసరా
• సర్కారు సాయంతో ముందడుగు
• పదిమందికీ ఆదర్శంగా మహిళామణులు

సాక్షి, విశాఖపట్నం: విద్యార్థి దశ నుంచే వినూత్న ఆలోచనలకు పునాది వేసుకున్నారు. ఏదైనా సాధించాలని, ఎవరిపైనా ఆధారపడకుండా, సర్కారు కొలువుల కోసం ఎదురు చూడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని ఆకాంక్షించారు. సాటి మహిళలకు ఆసరా ఉండాలని తలపోశారు. ఎదిగొచ్చాక అవకాశాలను అందిపుచ్చుకున్నారు. తమ ఆకాంక్షలను కార్యరూపంలో చూపారు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కో స్టార్టప్‌ను స్టార్ట్ చేశారు. విజయపథంలో ముందుకు దూసుకుపోతున్నారు. గుంపులో గోవిందంల్లా కాకుండా తమదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఇప్పుడు పదిమందికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. విశాఖలో రెండ్రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ (ఏపీఐఎస్) నిర్వహించిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల సదస్సుకు హాజరైన కొంతమంది విజయగాథలు స్ఫూర్తి దాయకంగా ఉన్నాయి. వాటిలో కొన్ని..

హోటల్ బుకింగ్ ప్లాట్‌ఫాం



విశాఖకు చెందిన మాధురి కొల్లూరు ఆర్థోడాంటిస్ట్. భర్త అక్షయ్ (హాస్పిటాలిటీ మేనేజిమెంట్)కు హోటల్ రంగంలో అనుభవం ఉంది. ఉద్యోగ రీత్యా బెంగళూరులో ఉంటున్న వీరు 2021 కోవిడ్ తర్వాత కుటుంబం కోసం వైజాగ్ రావలసి వచ్చింది. వైజాగ్‌లో వినూత్నంగా ఏదైనా స్టార్టప్ కంపెనీని స్టార్ట్ చేయాలన్న ఆలోచన వచ్చింది. మాధురి స్కూల్ ఫ్రెండ్ రవితేజ(బీటెక్)ను కలుపుకుని ఈ ముగ్గురూ 'గో-ప్రయాణ్' పేరిట స్టార్టప్ కంపెనీకి శ్రీకారం చుట్టారు. ఒక యాప్‌ను కూడా రూపొందించారు. కంపెనీలకు ట్రావెల్ కన్సల్టెంట్‌గా టైఅప్ అవుతున్నారు. ఇంకా ఎక్కడైనా, ఎవరికైనా హోటళ్లలో రూమ్‌లు కావాలన్నా బుక్ చేస్తారు. ఏడాది పొడవునా 10-60 శాతం వరకు తక్కువ చార్జికే బుక్ చేస్తామని గో-ప్రయాణ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న మాధురి 'సాక్షి'కి చెప్పారు. ఈ తరహా స్టార్టప్ యూఎస్‌లో తప్ప దేశంలో లేవన్నారు. ఈ స్టార్టప్ విజయవంతంగా నడుస్తోందని, తమ సేవలను గ్లోబల్‌గా విస్తరించే ప్లాన్ చేస్తున్నామని తెలిపారు.

ఎకో ఫ్రెండ్లీ హెర్బల్ నాప్కిన్స్..



పార్వతీపురం మన్యం జిల్లా గదబబొడ్డవలసకు చెందిన బంకపల్లి రమాదేవి ఎం ఫార్మసీ చదివారు. మహిళల రుతుక్రమం సమయంలో వాడే నాప్కిన్స్‌కు ప్రత్యామ్నాయంగా ఎకో ఫ్రెండ్లీ హెర్బల్ నాప్కిన్స్ తయారీపై పరిశోధన సాగించారు. అరటి, వెదురు నార నుంచి తీసిన పీచు, పండ్ల తొక్కల నుంచి తీసిన రసాయనాల హెర్బల్ కోట్‌తో బయో డీగ్రేడబుల్ నాప్కిన్స్‌ను తయారు చేసే స్టార్టప్‌ను 2020లో స్థాపించారు. వీటిని 10-40 ఏళ్ల వయసున్న మహిళల కోసం రూపొందించారు. మార్కెట్లో లభించే కొన్ని రకాల నాప్కిన్లలో బ్లీచ్, డయాక్సిన్స్‌ను వాడడం వల్ల క్యాన్సర్ కారకాలుగా పరిశోధనలో తేలింది. కానీ ఇవి ఆరోగ్యకరం గాను, వాటికంటే 50 శాతం చౌకగాను లభిస్తున్నాయి. వీటి వినియోగంపై పల్లెల్లో అవగాహన కల్పిస్తున్నామని శ్రీరాం హెర్బల్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్టనర్‌గా వ్యవహరిస్తున్న రమాదేవి 'సాక్షి'కి చెప్పారు. ఏపీఐఎస్ నెట్‌వర్కింగ్ మెంటార్‌షిప్ ఇస్తున్నారని, ఇండియా ఎస్ఎంఈ ఫోరం తమ నాప్కిన్స్‌ను విదేశాలకు ఎగుమతి ఆర్డర్లు ఇచ్చారని వివరించారు.

ఉప్పునీటితో వెలిగే లాంతర్లు..


సముద్రపు నీటితో వెలిగే లాంతరు



న్యాయవాద వృత్తిలో ఉన్న యాళ్ల భాగ్యలక్ష్మిది వినూత్న ఆలోచన. ఆమె ఒకపక్క ప్రాక్టీస్ చేస్తూనే మరోపక్క సంఘ సేవలోనూ ఉన్నారు. ఎన్ఐటీటీ, ఎన్ఆర్‌డీసీల సహకారంతో ఆమె తమ స్టార్టప్ ద్వారా సముద్రపు నీటికి ఎలక్ట్రోడ్స్ జోడించి ఎల్ఈడీ బల్బులను వెలిగించే సాంకేతికతపై దృష్టి సారించారు. సముద్రం నీరు అందుబాటులో లేనివారు లీటరు సాధారణ నీటిలో 10 గ్రాముల ఉప్పు కలిపి, ఎలక్ట్రోడ్స్‌ను జత చేయవచ్చు. అంతే కాదు.. ఈ లాంతర్లకు ఫోన్ చార్జింగ్ పెట్టుకునే సదుపాయం కూడా ఉంటుంది. ఈ బల్బులు/లాంతర్లు ఐదారు గంటల పాటు వెలుగునిస్తాయి. సముద్రంలో చేపలవేటకెళ్లే మత్స్యకారులకు ఉపయుక్తంగా ఉంటాయని భాగ్యలక్ష్మి 'సాక్షి'కి చెప్పారు. సాధారణంగా ఒక్కో లాంతరుకు రూ.4 వేల ఖర్చవుతుందని, తమ సాంకేతికతలో దానిని రూ.2 వేలకే అందించేలా కృషి చేస్తున్నామన్నారు. లాభాపేక్ష లేకుండా త్వరలోనే 108 మందికి వీటిని అందించే ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.

సదస్సు విజయవంతమైంది..



విశాఖలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తల సదస్సు విజయవంతమైంది. ఈ వర్క్‌షాపులో పాల్గొన్న వారు తమ ఉత్పత్తులకు ప్రభుత్వ తోడ్పాటుపై అవగాహన పొందారు. ఇతర స్టార్టప్‌ల నిర్వాహకులతో ఒకరికొకరు అభిప్రాయాలను, అనుభవాలను పంచుకున్నారు. మా ఎన్ఆర్‌డీసీ ద్వారా మెయిన్ సపోర్టు అందించాం. వారికి మార్గనిర్దేశనం చేశాం.

– సేనాతి శ్రీసుధ, అడిషనల్ డెవలప్‌మెంట్ ఇంజినీర్, ఎన్ఆర్‌డీసీ

పారిశ్రామికవేత్తలకు సహకారం అందిస్తాం



ఈ సదస్సుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 150 మందికి పైగా మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు హాజరయ్యారు. సదస్సు ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలు తమ స్టార్టప్‌లకు ఫండింగ్‌పై అవగాహన పెంపొందే వీలు, ఇన్వెస్టర్స్ సపోర్టు లభించింది. గతానికి భిన్నంగా నిర్వహించిన ఈ సెమినార్‌తో వీరికి ఎంతగానో ప్రయోజనం చేకూర్చింది. ఎస్టీపీఐ, నాస్కాం, ఎన్ఆర్‌డీసీలు ఈవెంట్ పార్టనర్‌లుగా వ్యవహరించాయి. ఈ సెమినార్ అనంతరం స్టార్టప్‌ల వారికి మార్కెటింగ్, ఫండింగ్, ప్రభుత్వం నుంచి ఆర్డర్లు తదితర అంశాలపై సహకరిస్తాం.

– తెంటు అనిల్‌కుమార్, సీఈవో, ఏపీఐఎస్

Vehicle for Sale

Vehicle No.	Make	Model
AP05TC9979	TATA SK 1613	2014

Cont. 9849981250
SHRIRAM FINANCE LTD

అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

• ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు అమర్‌కు వినతి
• సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్తానని హామీ


అమర్‌కు వినతి పత్రం అందిస్తున్న అక్రిడేటెడ్ పాత్రికేయులు

సీతమ్మధార: అక్రిడేటెడ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్‌కు విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు వినతిపత్రం అందజేశారు. విశాఖలో శుక్రవారం సాయంత్రం అమర్‌ను కార్యవర్గ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా సొసైటీ గౌరవాధ్యక్షుడు కె.జి.రాఘవేందర్‌రెడ్డి, అధ్యక్షుడు బి.రవికాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల అంశం ఉందన్నారు. విశాఖలో హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేశామని, సుమారు 800 మంది వరకు సభ్యులు ఉన్నారని తెలిపారు. అందరికీ న్యాయం చేసేలా చొరవ చూపాలని అమర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అమర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. సొసైటీగా ఏర్పడినందుకు అభినందిస్తూ జర్నలిస్టులంతా సంఘటితంగా ఉండాలని సూచించారు. జర్నలిస్టుల చిరకాల వాంఛ నెరవేర్చడానికి తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఇండియన్ జర్నలిస్టు అసోసియేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఆర్.రామచంద్రరావు, హౌసింగ్ సొసైటీ సలహాదారుడు డి.రవికుమార్, ఉపాధ్యక్షుడు డి.మురళీకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

9న మాజీ ఉపరాష్ట్రపతి రాక

మహారాణిపేట: మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ఈనెల 9న విశాఖ వస్తున్నారు. హైదరాబాద్ నుంచి విమానంలో సోమవారం ఉదయం 10.20 గంటలకు విశాఖ విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుంచి పోర్టు గెస్ట్ హౌస్‌కు వెళతారు. అక్కడ నుంచి 12 గంటలకు సాగర్‌నగర్ ఇంటికి వెళ్లి అక్కడ కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. సాయంత్రం 6 గంటలకు సాగర్‌నగర్ నుంచి తిరిగి గెస్ట్ హౌస్‌కు చేరుకొని అక్కడ బస చేస్తారు. 10న ఉదయం 11 గంటలకు గెస్ట్ హౌస్ నుంచి సాగర్‌నగర్ వెళతారు. సాయంత్రం ఆరు గంటలకు తిరిగి గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. 11న సాయంత్రం 4.50 గంటలకు హోటల్ దసపల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొని తిరిగి గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. 12న రైలులో రాజమండ్రి వెళతారు.

సీపీని కలిసిన కోలా గురువులు



దొండపర్తి: వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ కోలా గురువులు శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్‌ను ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. అనంతరం నగరంలో శాంతిభద్రతలు, ట్రాఫిక్, తీర ప్రాంత మత్స్యకారుల సమస్యలను సీపీ దృష్టికి తీసుకెళ్లారు.

205 కిలోల గంజాయి స్వాధీనం

• ఇద్దరి అరెస్ట్.. ఇల్లు సీజ్

సింహాచలం: నాయుడుతోటలో గంజాయి వ్యాపారం చేస్తున్న ముఠాపై పోలీసులు దాడులు చేశారు. వారి నుంచి 205 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం డీసీపీ ఆనంద్‌రెడ్డి ఈ వివరాలు వెల్లడించారు. నేపాల్‌కి చెందిన ప్రేమ్‌జీ సింగ్ బహదూర్, అతని భార్య గంగమ్మ కలిసి జీవీఎంసీ 94వ వార్డు పరిధి నాయుడుతోట సమీపం రవినగర్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకున్నారు. ముంచంగిపుట్టుకు చెందిన బిసాయి సహదేవ్(బన్ని) నుంచి గంజాయిని తీసుకొచ్చి ఈ ఇంట్లో నిల్వ ఉంచి పలు ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఓ వాహనం నుంచి గంజాయిని ఇంట్లోకి డంప్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న డీసీపీ ఆనంద్‌రెడ్డి పెందుర్తి పోలీసులను అప్రమత్తం చేశారు. వెంటనే సీఐ శ్రీనివాసరావు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న గంజాయి డంప్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులు పారిపోగా.. ముంచంగిపుట్టుకు చెందిన ఎం.చంద్రబాబు దొరికిపోయాడు. అతను ఇచ్చిన సమాచారంతో ఇంట్లోకి వెళ్లి చూడగా.. 80 కిలోల గంజాయి నిల్వ ఉంది. ఇంట్లో గంగమ్మ కూడా ఉండటంతో ఆమెను అరెస్టు చేశారు. ఇల్లు, వాహనంలో కలిసి మొత్తం 10 మూటల్లో ఉన్న 205 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద ఆ ఇంటిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ తగిన డాక్యుమెంట్లు, ఆధారాలు చూసిన తర్వాతే ఇంటిని అద్దెకు ఇవ్వాలని సూచించారు. నార్త్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, పెందుర్తి సీఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

9న తిరుపతి-పూరి రైలు రద్దు

తాటిచెట్లపాలెం: విజయవాడ డివిజన్ బాపట్ల స్టేషన్ పరిధిలో జరుగుతున్న పనుల కారణంగా ఈ మార్గంలో ప్రయాణించే తిరుపతి-పూరి-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు. 9వ తేదీ సోమవారం తిరుపతి-పూరి(17480) ఎక్స్‌ప్రెస్, 10వ తేదీ మంగళవారం పూరి-తిరుపతి (17479) ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశామన్నారు.

విద్యార్థుల వివరాలు నమోదు చేయాలి

విశాఖ విద్య: జాతీయ ప్రతిభాన్వేషణ పరీక్షలో ఎంపికైన విద్యార్థుల వివరాలను ఎన్ఎంఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని డీఈవో చంద్రకళ తెలిపారు. వివరాలు నమోదులో ఒక్క అక్షరం తప్పు ఉన్నా, స్కాలర్‌షిప్ మంజూరు కాదన్నారు. ఈ విషయాన్ని గుర్తించి పాఠశాలల హెచ్ఎంలు విద్యార్థులను అప్రమత్తం చేయాలన్నారు. వివరాల నమోదుకు నవంబర్ 30 వరకు గడువు ఉందని, దీనిపై పాఠశాలల హెచ్ఎంలు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

చెస్‌లో చిచ్చర పిడుగులు

• జాతీయ చెస్ టోర్నీలో ప్రతిభ చూపిస్తున్న విశాఖ బాలలు
• మెరుగైన రేటింగ్ కోసం పోటీ

విశాఖ స్పోర్ట్స్: అండర్-11 జాతీయ చదరంగం చాంపియన్‌షిప్‌లో విశాఖ చిన్నారులు సత్తా చాటుతున్నారు. నగరంలో విశాఖ పోర్టు ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఈ పోటీల్లో చిన్నారులు 10 రౌండ్ల పాటు ఎత్తుకు పైఎత్తులు వేశారు. 27 రాష్ట్రాలకు చెందిన 385 మంది ఓపెన్ కేటగిరీలోనే పాల్గొనగా వారిలో 277 మంది ఫిడే రేటింగ్ చిన్నారులు పోటీపడ్డారు. బాలికల్లో 194 మంది పాల్గొనగా వారిలో 91 మంది ఫిడే రేటింగ్ చిన్నారులున్నారు. ఇందులో విశాఖ చిన్నారులు ఏకంగా టాప్ బోర్డ్‌పైనే ఆడే స్థాయికి చేరుకున్నారు. పాయింట్ల పట్టికలోనూ పైకి ఎగబాకారు.

వివాన్‌పై విజయం.. ఎంతో ప్రత్యేకం



ఓపెన్ కేటగిరీలో 21వ ర్యాంక్‌తో పోటీకి దిగాను. నల్ల పావులతో డిఫెండ్ చేసుకుంటూ వెస్ట్ బెంగాల్ చిన్నారిపై విజయంతో టోర్నీ ప్రారంభించాను. ఏకంగా నాలుగు రౌండ్లలో టాప్‌టెన్‌లోనే నిలిచి పోటీపడ్డాను. రెండు సార్లు ఏకంగా టాప్-4 బోర్డ్‌పైనే ఎత్తులకు పైఎత్తులు వేశాను. 1553 రేటింగ్‌తో ఆడుతున్నా.. నాలుగో బోర్డ్‌పై ఏడో రౌండ్‌లో రెండో ర్యాంకర్, క్యాండిడేట్ మాస్టర్ వివాన్‌పైనే విజయం ఈ టోర్నీలో నాకు ప్రత్యేకం. ఏడున్నర పాయింట్లతో చివరి రౌండ్‌ను నాకంటే మెరుగైన ర్యాంకర్‌తో ఏడో బోర్డ్‌పై ఆడనున్నాను.

– సాయి అఖిల్ ప్రసాద్, విశాఖ టాపర్


మెరుగైన ర్యాంకర్‌తో పోటీ



తొలి రౌండ్‌లో విజయంతో ఆట ప్రారంభించాను. 1033 రేటింగ్‌తోనే ఆటను ప్రారంభించినా నాకంటే మెరుగైన రేటింగ్ వారితో వరుసగా మూడు రౌండ్లలోనూ డ్రా చేసుకుని సత్తా చాటాను. ఆ తర్వాత రెండు రౌండ్లలోనూ విజయాలను సొంతం చేసుకున్నారు. దీంతో మొత్తంగా ఆరు పాయింట్లతో చివరి రౌండ్‌కు సిద్ధమవుతున్నాను. 175 నుంచి ప్రస్తుతం 42వ ర్యాంక్‌కు చేరుకున్నాను. చివరి రౌండ్‌లో కూడా నాకంటే మెరుగైన రేటర్‌తో పోటీపడుతున్నా.

-పి.సత్యసాయి విద్య


ఓటమి.. గెలుపు



టోర్నీలో 61వ ర్యాంక్‌తో తొలి రౌండ్‌ను తెల్ల పావులతో ప్రారంభించాను. మహారాష్ట్రకు చెందిన శాన్వి చేతిలో ఓటమి పాలయినా.. తర్వాత రెండు రౌండ్లలోనూ విజయంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. తర్వాత తమిళనాడుకు చెందిన అభిరామి చేతిలో ఓడినా తర్వాత నాలుగు రౌండ్లలో ఓటమి లేకుండా ఆడాను. 10వ రౌండ్‌లో రాజస్తాన్‌కు చెందిన కావ్యపై విజయం సాధించి.. ఆరు పాయింట్లతో చివరి రౌండ్‌కు సిద్ధమవుతున్నా..

– పి.సాత్విక

రేటింగ్ మెరుగునకు కృషి



నా ఫిడే రేటింగ్ 1088. నాకంటే మెరుగైన రేటర్స్‌పైనే రెండు రౌండ్లలో విజయం సాధించాను. ప్రస్తుతం ఐదు పాయింట్లతో చివరిదైన రౌండ్ ఆడనున్నాను. తొలిరౌండ్ ఆటను నల్లపావులతోనే ఎదుర్కొన్నాను. 10వ రౌండ్‌లో తమిళనాడుకు చెందిన చిన్నారిపై డ్రాగా ముగించాను. స్థానికంగా పోటీకి దిగడం కలిసివచ్చింది. రేటింగ్‌ను మరింత పెంచుకునేందుకు కృషి చేస్తున్నాను. ఈ టోర్నీ ఎన్నో జ్ఞాపకాలను మిగిల్చింది.

– ఎ.వంశీ

CHANGE OF NAME
I, SHEIK KARIMUNNISA BEGUM (Old Name) W/o.Shaik Moulali Residing at D.No.4-155, Sundar Nagar, Old Dairy Farm, Visakhapatnam - 530040. I Have Changing my name from SHEIK KARIMUNNISA BEGUM (Old Name) to SHAIK MUNNISHA BEGUM (New Name) Henceforth I am being called as SHAIK MUNNISHA BEGUM (New Name) for all purposes.

సాక్షి క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLE FOR SALE
■ 1 No's, Innova Crysta (AP 39W 8803) & 3 No's Hyundai Creata (AP39W 6521, 23, 37) Diesel 2019 Model Above 4 Cars Belongs to ITHL : 99490 26716, 88861 12234 [V-797328]

Real Estate

FLAT FOR SALE
■ 2 BHK Flats for Sale 1185 Sft, East & West Facing Under Construction at SABBAVARAM. Cont : 77998 56857, 89788 85414 [V-2171]
■ 28 లక్షలకే వైజాగ్‌లో మెగా గేటెడ్‌లో 162 సౌకర్యాలతో 2 BHK Flats కలవు. 15 వేలు రెంట్, లోన్ గ్యారెంటీ. ఫోన్ : 80741 08774 [V- 5942]

FLATS FOR SALE
Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
8184815118
8520957200

FLATS FOR SALE
2 BHK Deluxe Flats for Sale, Only West Facing ♦No GST, ♦READY TO OCCUPY
P.M.Palem Last Bus Stop, Near Sai Baba Temple.
93933 89389

■ 1 BHK Ground Floor 700 Sft East Facing. Old Flat For Sale @ Teacher's Layout, Sujatha Nagar with Car Parking & Lift. Ph : 99666 12004 [V-5936]
■ 1050 Sft., 2 BHK Luxury Flat E/F Anagha Residency, F/No : 501, 5th Floor, Ready to Occupy Opp : Bhashyam Public School, Ravi Nagar, Naiduthota. Ph : 94901 49100 [V- 797331]

PROPERTY FOR SALE
SIRIPURAM JN.
(750 Sft. 2 B/R Semi-Commercial Flat for sale)
MADHURAWADA
(133 Sqy. (30x40) VUDA Approved Plot, N/F for Sale)
90636 48400

■ గోపాలపట్నంలో 3 ఫ్లోర్ బిల్డింగ్ అమ్మకం. మెయిన్ రోడ్డుకు 2nd బిట్టు, రెంటల్ ఇన్ కమ్ మంత్లీ 60000, 2BHK ఫ్లాట్స్ -3, డూప్లెక్స్ ఫ్లాట్స్, షాప్ సంప్రదించాల్సిన నెంబర్ : 88941 99419 [V- 3902]
■ 2 BHK 1050 Sft. North and South Facing For sale at Chandram Palem Near Max Show Room Occupation by November 2023 Madhurawada. Ph : 88853 55988 [V- 11163]

HOUSE FOR SALE
■ గాజువాక తుంగ్లాంలో 130 గజాలలో 2 ఫ్లోర్ ఇల్లు 45 లక్షలకే అమ్మకానికి కలదు. ఫోన్ : 70936 32399, 73864 14017 [V-794491]

LAND FOR SALE
■ విశాఖ – యలమంచిలి NH-16 కి 1/2 కి.మీ. దూరం పెనుగోల్లు ధర్మవరంలో తారురోడ్‌కి ఆనుకొని 1.4 Acres Open Land అమ్మకం కలదు. ఫోన్ : 93476 21599, 98854 92423 [V-797411]
■ ఆనందపురం NH-5 కి 6 కి.మీ. దూరంలో అగ్రి ఫార్మ్‌లాండ్స్ 10, 15, 20 సెంట్స్ @ 3 Lakh per cent, 33Ft Road Approch తో భూమి కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్, క్లియర్ టైటిల్. ఫోన్ : 90596 68179 [V-11164]

PLOT FOR SALE
■ మధురవాడ, తగరపువలస హైవేకి ప్రక్కన గజం : 25 వేలకే, కొత్తవలస దగ్గరలో గజం : 2 వేలకే ఇండ్ల స్థలాలు అమ్మబడును. ఫోన్ : 63001 72408 [V-2180]
■ గ్రేటర్ విశాఖపట్నం 77వ వార్డులో 116 గజాలు 8 లక్షలు, మొత్తం 150 ప్లాట్లు. దగ్గరలో ఇల్లులు, బస్సులు, హాస్పిటల్, రైతుబజార్ ఉన్నవి. డైరెక్ట్ పార్టీస్. ఫోన్ : 738641 4017 [V- 794490]
■ సులభ వాయిదా పద్ధతిలో గజం 5 వేలు మాత్రమే. భోగాపురం టోల్‌గేట్ చేరువలో నేషనల్ హైవేకి 4 కి.మీ.లో మా స్వంత లే అవుట్, చుట్టూ కాంపౌండ్, 24x7 సెక్యూరిటీ, చందనం మొక్కలతో స్పా॥ రి॥. ఫోన్ : 76720 16188 [V- 1754]
■ గజం కేవలం 3,999/-లకే 30 ఎకరాలలో ప్లాంటేషన్ & అద్భుతమైన రిసార్ట్‌లో స్థలం అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్ కలదు. శ్రీకాకుళం నుండి వైజాగ్ మధ్యలో గల ఎర్పోర్ట్‌కి 10 నిమిషాలు ప్రయాణం & బీచ్ కారిడార్‌కి అతి దగ్గరలో. ఫోన్ : 70139 04775, 73827 03167 [V- 5937]
■ అత్యంత లాభాల ఫాం లాండ్ స్థలాన్ని, 5 లక్షల్లో స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకొని, స్థలం మరియు దాని ఫలసాయం విలువ కాకుండా, అదనంగా 9 లాభాలతో 50 లక్షల ఫలితాన్ని పొందుటకు. సంప్ర : 94925 24807 [V- 797360]
■ పెందుర్తి దగ్గర్లో తక్షణమే ఇల్లు కట్టుకునే వీలుగా ఇండ్లను ఆనుకొని బస్ ఫెసిలిటీతో, ఉడా డవలప్‌మెంట్స్‌తో ఇంటి స్థలం చ॥గ॥ 6,500/-లకే. ఫోన్ : 73964 46819 [V- 2573]

Services

ASTROLOGY
■ శ్రీసాయిదుర్గ జ్యోతిషాలయ స్త్రీ/పు ప్రేమ, పెళ్లి, వ్యాపారం, శత్రువు, గ్రహదోషం, వశీకరణ మీ ఎటువంటి సమస్యకైనా 21 రోజులలో పరిష్కారం. S.R షాపింగ్‌మాల్ ప్రక్కన, కొత్తగాజువాక. ఫోన్ : 77022 01190 [V- 780478]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11135]

ఉచిత బ్యూటీషియన్ శిక్షణ
■ మా సంస్థ ద్వారా 30 వేల రూ॥ల విలువ చేసే బ్యూటీషియన్ కోర్సు ఉచితంగా నేర్పి సర్టిఫికెట్ & ఉద్యోగం ఇవ్వబడును. జీతం : 5,000/- నుండి 8,000/- వరకు సంపాదించుకోవచ్చు. ✆ : 73307 70599, 50 మంది స్త్రీలకు మాత్రమే [R-6206]

HEALTH CARE
■ Health, Life Span Counsellings and Spiritual Practice at your home @ Ramesh Pampana. Ph : 74165 53333 [V- 11138]

OLD AGE HOME
■ విశాఖ లైఫ్ కేర్ సీతమ్మధార డాక్టర్స్ కోలనీలో వృద్ధులకు, మంచాన పున్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం. మీ ఇంటి వద్దకే మా సేవలు. ఫోన్ : 98482 99988, 93907 96898 [V-11708]

SEPTIC TANK CLEAN
■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2159]
■ నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2185]

Wanted

■ Required an Experienced Branch Managers, Marketing Managers. Salary : 20,000/- and Above. Ph : 81210 27713, 91006 36250 [V- 2179]
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 7207776136. [M-1221759]
■ ప్రముఖ అగరబత్తి స్టోర్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. జీతం : 10,000/-, వయస్సు 18+, అర్హత 10th క్లాస్, పూర్ణ మార్కెట్, విశాఖపట్నం. ఫోన్ : 93931 01817 [V- 797329]
■ హెల్పర్లు, హౌస్‌కీపింగ్, సెక్యూరిటీ గార్డులు, ఫీల్డ్ సూపర్‌వైజర్లు కావలెను. RSR, 3rd ఫ్లోర్, విమల్ షోరూమ్ పై, జగదాంబ థియేటర్ నుంచి జడ్జి కోర్టు CMR రోడ్డులో, వైజాగ్. ఫోన్ : 77029 59468 [V-1221]
■ Wanted Xerox & DTP Operators Telugu & English Typing Must. Sal : 15,000/- @ Siripuram, Vizag. Call : 90109 11112 [V-1220]
■ ప్రముఖ కేబుల్ సంస్థ వైజాగ్, విజయవాడ, నెల్లూరు నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. Qul: 9th, 10th, ITI, ఇంటర్, Sal: 10,000 to 15,000/- Ph: 8341024262, 8897321375 [G-801170]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం. జీతం:18K. Ph:9640468899/ 9640258899 [HA-189338]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

✦ అద్దెకు ✦ అమ్మకం ✦ రియల్ ఎస్టేట్ ✦ ఫర్నీచర్స్ ✦ ఆటోమొబైల్స్ ✦ కంప్యూటర్స్ ✦ సర్వీసెస్ ✦ కావలెను

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

మురళీనగర్, మాధవధార	90101 33346
NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90100 55116
డాబాగార్డెన్స్, జగదాంబ / MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం